RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 96 పేజీలు: 08 శనివారం20సెప్టెంబర్2025

# లంచమడిగితే క్రిమినల్ కేసు

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే సంకల్పం



ప్రజా గొంతుక డెస్క్ పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టింది. ఎంతో పారదర్శకంగా అమలు చేస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, బిల్లుల చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నాం. అయితే కొన్ని బ్యాంకులు లబ్ధిదారుల ఖాతాలో జమచేసిన ఈ నిధులను పాత బకాయి కింద చూసుకుంటున్న తెలిసింది. అలాంటి సదరు బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి. దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండీని సూచించాను.ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించాలి. దసరా పండగలోపు చెల్లింపులు పూర్తి చేయాలి. ప్రతిగ్రామంలో ఏఈలు కూడా లబ్ధిదారుని వద్దకు వెళ్లి ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించాలి. లబ్ధిదారుడు కూడా బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలి. ఆధార్ నెంబర్ , పేరుగాని తప్పు ఉంటే గ్రామ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సరిచేసుకోవాలి. లబ్ధిదారుడే స్వయంగా ఈ దిద్దుబాటు చేసుకొనేలా యాప్‌ను తయారుచేశాం. ఇది ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బంది పెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5991 కు కాల్ చేసి వివరాలను తెలియజేయాలని లబ్ధిదారులను కోరుకుంటున్నాను.



# టీడీపీలో చేరిన ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

ప్రజా గొంతుక డెస్క్ వైయస్సార్ కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీలుగా ఎన్నికై ఇటీవలే వైసీపీకి, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సీఎం సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.



# తెలంగాణలో రెండు కొత్త పథకాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రెండు కొత్త పథకాలు ప్రారంభించింది. మైనారిటీల సంక్షేమం కోసం ఈ రెండు కొత్త పథకాలు ఉద్దేశించారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పేరుతో.. ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.50వేలు ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా అందిస్తారు.ఇక, రెండోది.. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి.. వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ.లక్ష గ్రాంట్‌తో మోపెడ్స్ అందిస్తారు.

# బేకార్ పార్టీలను తరిమికొట్టాలె

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తు కు ఓటేసి ఢిల్లీకి చెందిన బేకార్ పార్టీలను తరిమికొట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. హైడ్రా తెచ్చి వేలాది పేదల ఇండ్లను నేలమట్టం చేశారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఇందిరమ్మ రాజ్యామా? కనీసం ఒక్క బ్రిడ్జ్ అయినా కట్టావా? అండర్ పాసైనా అందుబాటులోకి తెచ్చినవా? ఫ్లై ఓవర్కైనా ముగ్గుపోసినవా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.



# త్వరలోనే టూరిజం కాన్‌క్లేవ్



ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామని, పర్యాటకంలో పెట్టుబడులే లక్ష్యంగా త్వరలోనే అత్యున్నతస్థాయి టూరిజం కాన్‌క్లేవ్‌ను నిర్వహించనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం20
సెప్టెంబర్2025

## సాగర్ భద్రత ను ఎస్ పి ఎఫ్ కు అప్పగించాలని

# కె ఆర్ ఎం బి చైర్మన్ కు వినతి పత్రం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:19 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పజెప్పాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండే కు నందికొండ మున్సిపాలిటీ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి వినతి పత్రం సమర్పించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కె ఆర్ ఎం బి చైర్మన్ బి పి పాండే, కె ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్ లకు శుక్రవారం విజయ విహార్ వసతి గృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రతను కల్పించారని సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత కల్పించుట పై చైర్మన్ ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ బలగాలను ఉపసంహరించాలని, తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలకు డ్యాం భద్రత అప్పజెప్పాలని కోరారు.ఈ సందర్భంగా రమేష్ జి చైర్మన్ పాండే కాళ్ళు మొక్కి ప్రాధేయపడ్డారు. దీనిపై కె ఆర్ ఎం బి చైర్మన్ సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్, కె ఆర్ ఎం బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు సాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం, ఏ ఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు రేవంతన్న

# దసరా కానుక.



ఈనెల 23 నుండి చీరల పంపిణీ అని తెలిపిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 19: మెదక్ జిల్లా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ అక్కాచెల్లెళ్లకు రేవంత్ అన్న కానుకగా ఒకరి రెండు నాణ్యమైన చీరలు పంపిణీ, ఈనెల 23 నుండి చీరల పంపిణీ కార్యక్రమం,65 లక్షల చీరలు తయారీతో 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి, తెలంగాణ సాంస్కృతికి పత్రికగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు. బతుకమ్మ పండుగ కోసం 12 కోట్ల నిధులను కేటాయించాలని నిర్ణయం. ఈనెల 21 నుండి 30 వరకు ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగ కార్యక్రమాలు. గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యంగా ఈనెల 28న ఎల్బీ స్టేడియంలో పదివేల మందితో బతుకమ్మ సంబరాలు, నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.



## ఆపదలో ఉన్న వారికి అండగా

# ఎమ్మెల్యే వివేకానంద

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129-సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన భారతం ప్రభావతి భర్త బి. వెంకట్ రావు, 125 - గాజుల రామారం డివిజన్ లో నివాసం ఉండే దూదేకుల ఖలీల్ తండ్రి జలీల్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు భారతం ప్రభావతి (1.10 లక్షలు),దూదేకుల ఖలీల్ (2.10 లక్షలు) మంజూరు చేయించి శుక్రవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు పోషణ మాసం

గండీడ్ సెప్టెంబర్ 19ప్రజా గుంతక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని అశిరెడ్డిపల్లీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డి డబ్ల్యు ఓ జారిన బేగం మాట్లాడుతూ నూనె చెక్కర ఉప్పు వాడకం తగ్గించేలా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు జంక్ ఫుడ్ వల్ల ఊబకాయం వస్తుందని ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిజేశారు గ్రామం లో ఉన్న అంగన్వాడీ సేవలు వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. గండీడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి.ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో అందించే పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని సూచించారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ. సరైన ఆహారం తీసుకుంటే మంచి ఆరోగ్య సాధ్యమని తెలియజేశారు. ఎంఈఓ జనార్ధన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల వల్ల పిల్లలు మంచి అలవాట్లు నేర్చుకుంటారు. పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రం పునాది వంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, ఎంఈఓ జనార్ధన్, గండీడ్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సిడిపిఓ రాధికా, సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ, ఏఎన్ఎం మరియు ఏ డబ్ల్యు టి చందన తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

108 అంబులెన్స్ ల ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి



గండీడ్ సెప్టెంబర్ 19ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంజీవీకే ఈఎంఆర్ఐ గండీడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు లిఅంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ పైలట్ అక్బర్ పాల్గొన్నారు



## ఇతరరాష్ట్రాలలో రైతుల కోసం

# క్రయవిక్రయాల కోసం పరిశీలన



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి /రాజుజమ్మికుంట మార్కెట్ నుండి చైర్ పర్సన్, వైస్ చెర్మన్ మరియు పాలకవర్గం అందరూ వివిధ మార్కెట్ లను సందర్శించటానికి వెళ్లారు. అక్కడ జరిగే క్రయ విక్రయ లను పరిశీలించడానికి స్టడీ టూర్ వెళ్లారు. ఉత్తర తెలంగాణ లో రెండవ అతిపెద్ద మార్కెట్ అయినట్టు వంటి జమ్మికుంట మార్కెట్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు గార్ల ఆదేశాల మేరకు ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్నటువంటి "గుంటూరు మార్కెట్ మిర్చి యార్డు" ను సందర్శించి అక్కడ నిత్యం జరిగేటటువంటి క్రయ విక్రయాలను శ్రీమతి చంద్రకళ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గారు మరియు శ్రీకాంత్ గ్రేడ్- %×××% గారు మరియు వారి సిబ్బంది గార్లను అడిగి తెలుసుకున్న జమ్మికుంట మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్, శ్రీమతి పుల్లూరి స్వప్న %-% సదానందం గారు , వైస్- చైర్మన్ ఎర్రం. సతీష్ రెడ్డి గారు మరియు పాలకవర్గం సభ్యులు. దీక్షిత్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సునీల్, సతీష్,రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి, శ్యాం గార్లు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అక్కడ జరిగే క్రయ విక్రయ లను, మరియు అక్కడ రైతుల కొరకు తీసుకునేటువంటి అభివృద్ధి పనులను తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలైతుంది కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందు లను ఎదురు కాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపినారు.

# హిందీ నేర్చుకుంటే దేశమంతా తిరగచ్చు



ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 19)హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఏ మూలకైనా వెళ్లొచ్చని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ వెల్లడించారు. శుక్రవారం పాపన్నపేట హిందీ ఉపాధ్యాయులు నింగప్ప, రియాజ్ ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల , పాటల పోటీలతోపాటు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఇందులో భాగంగా హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, ప్రవీణ్ ,నాగరాజు, యాదయ్య వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు, కృష్ణ కాంత్, నర్సింలు, శ్రీహరి , రవికాంత్, పిడి రమేష్, సుభాష్, విశ్వనాథ్, జాకీర, పద్మ లక్ష్మి రజిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి అమ్మవారి గుడిలో చోరీ:

## "ఆగ్రహం వ్యక్తం చేసిన జాలపల్లి మాజి సర్పంచ్ వరలక్ష్మి సాగర్".



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:19:: దూల్మిట్ట న్యూస్::దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో ఉన్న గౌడ సంఘం ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో గురువారం నాడు అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ఎల్లమ్మ తల్లి అమ్మవారి గుడి తాళాలు బద్దలు కొట్టి అమ్మవారి ముక్కుపుడక మరియు పుస్తేమట్టెలు సుమారు ఒక తులం బంగారు అభరణాలు మరియు "పదిహేను వేల నుండి ఇరవై వేల రూపాయలు" ఉండే హుండీ పగలకొట్టి అందులో నుండి చోరీ చేసినట్లు తెలియజేశారు. ఈ సంఘటన పై జాలపల్లి గ్రామ "తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్" మాట్లాడుతు, గ్రామ ప్రజలను ఎల్లకాలం కంటికిరెప్పలా కాపాడుతున్న అమ్మ వారి గుడిలో దొంగతనానికి పాల్పడ్డ వారిని ఆ అమ్మవారు వదిలిపెట్టరంటు, ఎలాగైతే దొంగతనానికి పాల్పడ్డారో యథావిధిగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించకపోతే. గుర్తుపెట్టుకోండి "కర్మ ఫలితం అనుభవించక తప్పదని" ఆగ్రహం వ్యక్తం చేస్తూ గట్టిగా హెచ్చరించారు. అదేవిధంగా మద్దూరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి విషయం తెలియజేయగా, వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ సిబ్బంది తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:19నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం అనుములవారి గూడేనికి చెందిన నడ్డి దయాకర్ మూడు రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందుల వల్ల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నిన్న మృతుడు దయాకర్ నివాసనికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం దయాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25,000 రూపాయలు ఆర్థిక సాయం ఇస్తానన్నారు.దయాకర్ కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఆ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు..మృతుడు దయాకర్ ఇద్దరి ఆడపిల్లలను తానే చదివిస్తానని హామీ ఇచ్చాడు.అందులో భాగంగానే ఈ రోజు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మృతుడు కుటుంబానికి అందించిన 25,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని హాలియా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళఆంజనేయులు చేతులమీదగా చనిపోయిన నడ్డి దయాకర్ కుటుంబానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ డైరెక్టర్ గోర్ల ఈదయ్య, మాజీ వార్డు మెంబర్ సంద్ర వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ బూర నాయక్, వెంకటేశ్వర్లు, చరబండ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా జిల్లా కోఆర్డినేటర్ గా తుడుం వెంకటేష్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 19) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా తుడుం వెంకటేష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పొడిగట్టి గణేష్ తెలిపారు అనంతరం అనంతరం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులుకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఉద్యమకారునికి 250గజాల ఇంటిస్థలం, పెన్షన్, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తదితర హామీలను అమలు చేయాలన్నారుఈ కార్యక్రమంలో టియుఎఫ్ హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ముల శివ, శాయంపేట టౌన్ అధ్యక్షులు రంగు మహేందర్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య,యూత్ నాయకులు బెరుగు రాకేష్,పెంబర్తి వినయ్ ,నాయకులు ఎర్ర తిరుపతిరెడ్డి ,తుమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు



వెంకటాపురం సెప్టెంబర్ (19)ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల,కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జరిగిన ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పీఎస్ఐఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టె సాయి, కిసాన్ సెల్ అధ్యక్షులు%జ% జల్లిగంపల కళాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదనపల్లి శ్రీను, సీనియర్ నాయకులు బాలసాని వేణు, కిల్లారి శెట్టి మురళి, గుండమల్ల కిరణ్, గాంధార్ల నాగేశ్వరరావు,రంగయ్య నాయుడు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలోనీ మోడల్ స్కూల్ ను శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు మోడల్ స్కూల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రేషన్ కిట్స్ అందజేసిన:

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 19//



తన సొంత నిధులతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణకోసం మాతృదేవో భవ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. హత్నూర మండలం దౌల్తాబాద్, కాసాల, దౌలాపూర్,దేవులపల్లి, సాదుల్లా నగర్,తదితర గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు న్యూ ట్రేషన్ కిట్స్ అందచేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.అంతకు ముందు దౌల్తాబాద్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు సరైన పౌష్టికాహారం లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయనే ఉద్దేశం తోనే మాతృ దేవో భవ కార్యక్రమం ద్వారా గర్భిణి స్త్రీలకు న్యూ ట్రేషన్ కిట్స్ ను నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నామని అన్నారు.అదేవిధంగా గ్రామాలలో రోడ్ల మరమత్తు కోసం,మరియు మౌలిక వసతుల కల్పన కోసం ముఖ్యమంత్రి,మరియు మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. హత్నూర మండలం లో సి ఎస్ ఆర్ నిధులను గ్రామాలలోని పాఠశాలలకు వినియోగించాలని ఆయన సూచించారు.రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ విభాగం కార్యదర్శి హకీమ్,మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ, కాసాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటం ల వెంకటేశం,నాయకులు వెంకటేశం గుప్త,కటిక దేవేందర్, ఆందోలు కళ్యాణ్ కుమార్, బోర్పట్ల విఠల్,శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, కన్యా ల సత్యం,బుచ్చిరెడ్డి,సురేందర్ రెడ్డి,నరసింహ రెడ్డి,నర్సింలు, సాయి కుమార్, గౌస్ పాషా,దుర్గం గౌడ్,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న ఏఎన్ఎంలు..

.ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19/ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థలలో ఔట్సోర్సింగ్ పద్ధతుల లో 39 మంది ఏఎన్ఎం లకు విధులు నిర్వహిస్తున్నరుగత ఐదు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు శుక్రవారం 39 ఏఎన్ఎంలు కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు విజయలక్ష్మి ఏఎన్ఎం తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఐదు నెలల నుండి జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ, ఇంటి ఖర్చులు, మరియు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము.కాబట్టి, ఈ సమస్యపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, మా పెండింగ్ జీతాలను వీలైనంత త్వరగా విడుదల చేసి, మేము పడుతున్న ఆర్థిక ఇబ్బందుల నుండి ఉపశమనం కల్పించాలని మిమ్మల్ని అభ్యర్థిస్తునట్లు తెలిపారుఈ కార్యక్రమంలో 39 మంది ఏఎన్ఎంలో

## అంగన్వాడి టీచర్ల అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 ( ప్రజా గొంతుక )




అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వటం కోసం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ప్రజా భవన్ కు వెళ్లే కార్యక్రమం పెట్టుకుంటే కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు పరిధిలో సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లను ఆయాలను ఉదయం 5:30 కి ఇండ్ల దగ్గరికి వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని టీచర్లు ఉదయం 9 గంటలకు పిల్లలు వస్తారు సెంటర్లను ఓపెన్ చేయాలి అని చెప్పినా వినకుండా మాకు పైనుంచి ఆర్డర్స్ వచ్చాయి మిమ్ములను ఇప్పుడు పంపించేది లేదు అని చెప్పడం జరిగిందని వేతనాలు పెంచాలని అడిగితే ఉద్యోగ భద్రత ఉండాలి అని అడిగితే మహిళలని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టులు చేయడం భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు.

## మదర్ తెరిసా డిగ్రీ కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం స్థానిక మదర్ తెరిసా డిగ్రీ కళాశాల భద్రాచలం నందు,మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ స్టూడెంట్స్ ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమం నందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి,మూడు సంవత్సరాల డిగ్రీ కష్టపడి ఇష్టపడి చదివితే 30 సంవత్సరాల జీవితానికి పునాది అని కళాశాల డైరెక్టర్ తోటమల్ల వెంకటరమణ తెలియజేశారు,డిగ్రీ విద్యా ద్వారా ఉన్నత విద్యను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని,విద్య,వినయం, విధేయతలు,వనరులుగా ఉపయోగించుకొని చక్కని క్రమశిక్షణతో ఉన్నత విలువలతో జీవితంలో స్థిరపడాలని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమం నందు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.



## భీమారం లో మంత్రివర్యులు గడ్డం వివేక్ చిత్రపటానికి పాలాభిషేకం

సెప్టెంబర్ 19 భీమారం ప్రజాగొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :

మండల కేంద్రంలోని 1 వార్డ్ ఇప్పలబొగుడా లోని ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సుమారుగా 50 విద్యుత్ స్థంభంలను మంజూరు చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకుడు కొక్కుల నరేష్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మంత్రి వివేక్ వెంకటస్వామి కి తెలపగా కేవలం అతి కొద్ది రోజులలో మంజూరు చేసి , పనులను పూర్తి చేసిన సందర్భంగా కాలనీ వాసులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.కొక్కుల నరేష్ మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుంది అనిమంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి మరొక్కసారి నిరూపణ చేయడం జరిగింది.పెద్ద మనసుతో స్పందించారు , గత ప్రభుత్వం కరెంట్ బిల్లులు పెంచి ప్రజల నుండి రక్తం రూపం లో బిల్లులు వసూలు చేసిందని , కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను సరఫరా చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ , బూనేని సుధాకర్ , జరుపుల రమేష్ , కామెర రాములు, తోట శ్రీరాములు , స్థానికులు భైరీ సాగర్ గౌడ్ , వేల్పుల పర్వతాలు , సాట్ల భూమయ్య , ఆవిడపు రాములు , కేశవేణి సత్యనారాయణ , సత్యనారాయణ గౌడ్ , కామెర రాములు , జరుపుల రమేష్ , బండి రాజశేఖర్ , జంగిలి గట్టయ్య , మహిళలు ఆవిడపు శంకరమ్మ , మదాసు లక్ష్మీ , ఆవిడపు సక్కుబాయి లు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం20
సెప్టెంబర్2025

# డబుల్ బెడ్రూంల అధిక కరెంటు బిల్లుల రద్దు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






మల్లెల మడుగు పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రజలు కరెంటు వాడినా వాడకపోయిన వేల రూపాయల కరెంటు బిల్లులు రావడాన్ని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఖమ్మం నగర కార్యదర్శి షేక్ జానిమియా తీవ్ర విమర్శలు చేశారు.స్థానిక ఖమ్మం మామిళ్ళ గూడెం ప్రాంతంలో గల కరెంటు ఎస్.సి. కార్యాలయం ఎదుట సిపిఐ ఖమ్మం నగర సమితి ఆధ్వర్యంలో 60వ డివిజన్ ప్రాంతం మల్లెల మడుగు డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రజలతో సిపిఐ శ్రేణులు ఆందోళన నిర్వహించారు అనంతరం ఎస్.సి.కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా షేక్ .జానిమియా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రెండు వందల యూనిట్లకు ఉచిత కరెంటు"0"బిల్లులు ఇస్తామన్నారని కానీ ఖమ్మం మల్లెల మడుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసాలు ఉంటున్న పేద ప్రజలు వాడినా వాడకపోయిన వేలాది రూపాయల కరెంటు బిల్లులు రావడం అచ్చెరకరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రజలు వాడుకుంటున్న కరెంటు బిల్లులు ప్రతినెలా రీడింగ్ తీయకుండా ఆరు,ఏడు నెలలకు ఒకసారి కరెంట్ మీటర్ రీడింగ్ తీసీ వేల రూపాయలు కరెంట్ బిల్లులు కట్టమనడం ఏమిటని రోజు కూలీ పనులు చేసుకొని జీవనం కొనసాంచే వారు ఎలా అంతలేసి కరెంటు బిల్లులు కడతారని ప్రశ్నించారు. తక్షణమే మల్లెల మడుగు డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రజలకు వచ్చిన కరెంట్ బిల్లులు రద్దు చేయాలని అందరికీ"0"బిల్లులు ఇవ్వాలని లేదా మీటర్ రీడింగ్ ప్రతి నెలా తీయ్యాలని కోరారు లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కరెంట్ ఎస్సీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు,కౌన్సిల్ సభ్యులు నానబాల రామకృష్ణ, ఏనుగు గాంధీ, నూనె శశీదర్,మల్లెల మడుగు డబుల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ బోడా వీరన్న, మరియు సిపిఐ నాయకులు యం.డి.జాకీర్,సతీష్ రెడ్డి,పీట్ల కృష్ణ మూర్తి,ఉపెందర్,మాల కొండయ్య, డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రజలు రవి, యాకూబ్,బాషా,పర్వీన్, తులసి, పూజిత,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి

బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 19) సూర్యాపేట ప్రతినిధి:

జిల్లాలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మంద కమలాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో విద్యాశాఖ సూపరింటెండెంట్ కు అనుమతి లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు.అనుమతులు లేకుండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను కోచింగ్ పేరుతో తల్లిదండ్రులను ప్రలోభ పెట్టి జిల్లాలో ప్రాంతాలలో ఎటువంటి పెట్టి పాఠశాలల నుంచి తీసుకువెళ్ళి ఎలాంటి కనీస సౌకర్యాలు లేని ఇరుకు గదులలో నిర్బంధ విద్యను కోచింగ్ సెంటర్ల పేరుతో బోదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు దూరంగా ఉంచి వారి భవిష్యతును అంధకారం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. విద్యాహక్కు చట్టం 2009లోని ఆర్టికల్ 21(ఏ) ప్రకారం ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులందరు పాఠశాలలోనే విద్యను అభ్యసించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలకు వెలుపల కోచింగ్ సెంటర్ లు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని కోచింగ్ సెంటర్ లు కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు యశ్వంత్, సిద్దు, రిషి, వినయ్, తరుణ్, నాగ తేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 22 నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం విజయదశమి వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. శుక్రవారం దేవాలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవముల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోజుకొక రీతిలో అమ్మవారు కనకదుర్గమాతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం నవరాత్రుల సందర్భంగా అలంకరణకు సహకరించిన భక్తులకు కుంకుమ పూజలతో పాటు ఉదయం సాయంత్రం చండీ హోమం రుద్ర హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు దేవాలయంలో కలశం ఏర్పాటు చేసి భవాని దీక్ష పూజలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా బ్రాహ్మణ ముత్తయిదువకు ప్రతిరోజు సుహాసిని పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అమ్మవారి అలంకరణ రోజున ఉదయం చిన్నారులకు అక్షరాభ్యాసములు సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధికి సరస్వతి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ 2 విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శమీ పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, ముదిరెడ్డి లింగారెడ్డి, తోట లక్ష్మి నరసయ్య, కక్కిరేణి పద్మ,కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, కంచర్ల లీల, బచ్చు నీరజ,ముదిరెడ్డి ప్రభావతి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# -అలంపూర్ బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణు-

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని17-09-2025 నాడు రాత్రి 11 గంటల సమయం లో నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ కు చెందిన శ్రీ సాయి కుమార్, అడ్వకేట్ పై జరిగిన దాడికి నిరసనగా తేది. 19-09-25 నాడు అలంపూర్ కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలపడం జరిగింది ఇందులో జి. శ్రీనివాసులు అధ్యక్షులు, కే నరసింహ ప్రధాన కార్యదర్శి, తిమ్మా రెడ్డి విక్కీ ప్రెసిడెంట్, టి నారాయణ రెడ్డి సీనియర్ న్యాయవాది, కిషన్ రావు జూనియర్ న్యాయ వాదులు వెంకటేశ్ మరియు భీమేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.




# నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో 1000 చీరలపంపిణీ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 ( ప్రజా గొంతుక )

బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట రాజీవ్ గృహకల్ప లో నల్లమల్లీస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ( రాధ ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా కార్మిక, గనుల శాఖామంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి , తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ అధినేత పలబట్ల ఆనంద్ లు హాజరయ్యారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ . స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి ,అరుణ , రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాంగ్ కుల ధృవీకరణ పత్రం తహశీల్దార్జారీచేయాలనిడిమాండ్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-




మాంగ్ కుల ప్రజలకు కుల ధృవీకరణ పత్రం పొందడంలో తలెత్తుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని, కుల ధృవీకరణ పత్రాలు తహశీల్దార్ కార్యాలయాల ద్వారానే జారీ చేయాలని మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ మాట్లాడుతూ "మాంగ్ కులానికి చెందిన ప్రజలు కుల ధృవీకరణ పత్రం పొందడానికి విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో డాక్యుమెంట్లు పూర్తి ఉన్నప్పటికీ, వివిధ స్థాయిలలో ఆటంకాలు కలుగుతున్నాయి. కుల ధృవీకరణ పత్రం తహశీల్దార్ కార్యాలయాల నుండి నేరుగా జారీ చేస్తే ప్రజలకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. దీంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మాంగ్ సమాజానికి త్వరగా అందుతాయి." అని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ సమాజ ప్రతినిధుల విన్నపాన్ని శ్రద్ధగా విని, సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాంగ్ సమాజ్ హైదరాబాద్ మహానగర కమిటీ అధ్యక్షులు కాంబ్లే సుధాకర్ మాంగ్ కూడా పాల్గొని, మాంగ్ కుల ప్రజలు ఎదుర్కొంటున్న అనుభవాలను వివరించారు. "తహశీల్దార్ స్థాయిలోనే ధృవీకరణ పత్రాలు ఇస్తే, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా జిల్లా కేంద్రాలకు తిరగాల్సిన అవసరం ఉండదు. ఇది సమాజానికి పెద్ద సాయం అవుతుంది" అని ఆయన అన్నారు.మాంగ్ సమాజ ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని మద్దతు తెలుపుతూ, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు డి సి పి ఓ కరుణశీల

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 19 )





శుక్రవారంకలెక్టరేట్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో బాల్య వివాహాల బారి నుండి విముక్తులైన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా బాలల సంక్షేమ సమితి మహిళా శాఖ మరియు విజన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపిఓ కరుణశీల మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే వాటి వల్ల పిల్లల కలిగే నష్టాలు అవి శారీరకంగా మానసికంగా తర్వాత ఆర్థికంగా కెరియర్ పరంగా ఏ విధంగా నష్టం జరుగుతుందో సుదీర్ఘంగా వివరించారు. మరియు బాల్య వివాహాల వల్ల కుటుంబ భారాన్ని పిల్లల భారాన్ని పోషణ భారాన్ని వ్యక్తిగత ఇబ్బందులను ఏ విధంగా బాలలు ఏ విధంగా ఎదుర్కొంటారు అనే దానిపై తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉప్పలయ్య, కరుణశీల బాలల రక్షణ అధికారి మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్ , ప్లాన్ ఇండియా అధికారులు సుజాత రాయి రాహుల్ , విజన్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు యాదగిరి సంజీవ్ మరియు జిల్లా బాలల సంక్షేమ సమితి సిబ్బంది చైల్డ్ లైన్ సిబ్బంది ఇతరలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు పదిమంది బాల్య వివాహాల నుండి విముక్తి అయిన బాలలు వారి తల్లిదండ్రులు ఇతర సంస్థ వాళ్ళు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆరు సంవత్సరాల కల నిజమైంది సుల్తాన్‌పూర్

# గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

అందెల శ్రీరాములు గారికి కృతజ్ఞతలు తెలిపిన సుల్తాన్‌పూర్ గ్రామస్తులు బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన సుల్తాన్ గ్రామస్తులు
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు ఉదయం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సు కు డ్రైవర్, కండక్టర్, మరియు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు శ్రీరాములుని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించటమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు 6 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం నా కర్తవ్యం అని...ఇది ఒక ప్రారంభం మాత్రమే %-% గ్రామ అభివృద్ధి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉంది," అని పేర్కొన్నారు. ఈ బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోకల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందెల శ్రీరాములు అని ఆయన చేసిన నిరంతర కృషి, సంబంధిత అధికారులతో అనుసంధానం, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత ఫలంగా, ఈ రోజు సుల్తాన్‌పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ ,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా...చెత్త కుప్పలు

మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే ఘటన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ లో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ....అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చెత్త కుప్పలు %-% మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే బాలాపూర్ దురవస్థ! అధికారులు %-% మాజీ ప్రజాప్రతినిధులు కళ్ళు మూసుకున్నారా?"లిబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో పరిస్థితి తీవ్రంగా దారుణంగా ఉంది. సాక్షాత్తు అంబేద్కర్ విగ్రహం ఎదుటే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. వీధులు బురదతో నిండిపోయి, డ్రైనేజీ లీకేజీలు పూడ్చక ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులోకి నెడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దయనీయమైన పరిస్థితి ఉన్నా %-% ఈ ఊరిలోనే నివసించే మాజీ మేయర్ ఏం చేస్తున్నారు? మాజీ డిప్యూటీ మేయర్ ఈ దురవస్థ చూడరా? మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ ప్రజల కోసం బదులు చెప్పలేరా?లిప్రజలు ఎన్నుకున్న వారే తమ ఊరి సమస్యలు చూసుకోలేకపోతే ప్రజలకు ఏం ఉపయోగం?అధికారులు బాధ్యతారాహిత్యంగా కళ్ళు మూసుకొని కుర్చీల్లో కూర్చుని జీతాలు వసూలు చేసుకుంటున్నారు. ప్రజలు పన్నులు కట్టేది చెత్త కుప్పల్లో, మురికిలో జీవించేందుకా? ప్రజా సమస్యలపై స్పందించని అధికారులు, నోరు మూసుకున్న మాజీ ప్రజాప్రతినిధులు %-% వెంటనే మేల్కొని పనిచేయాలి. లేకపోతే ప్రజలే మీకు బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

# ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి:

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజాగొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్ 19//



ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఆసరా గా అవుతుందని ఆమె అన్నారు.కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భోగ శేఖర్,సత్యం గౌడ్, సూరారం నర్సింలు, వినయ్, ప్రసాద్, రాకేష్ గౌడ్ ఆనంద్ కుమార్, విఠల్ గుప్త, నవీన్ గుప్తా వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ ఎన్టీఆర్‌కు తప్పిన ప్రమాదం స్వల్ప గాయాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



టాలీవుడ్ స్టార్ హీరో, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ యాడ్ షూటింగ్‌లో గాయపడ్డాడు. హైదరాబాద్లో ఓ ప్రైవేట్ యాడ్ షూటింగ్లో ఆయన ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాదంలో ఎన్టీఆర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. దాంతో ఎన్టీఆర్ఆయన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు.చికిత్స అందించిన డాక్టర్లు.చిన్న గాయాలే కావడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించినట్టుగా సమాచారం.ఇక ఈ వార్త తెలుసుకున్న ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# బి.వి.ఆర్.ఐ.టి హ్యాకథాన్-2025లో 50 జట్లు జాతీయ స్థాయికి ఎంపిక

ప్రజాగొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్19//




నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బి విఆర్ఐటి కళాశాలలో సెప్టెంబర్ 18,19 తేదీల్లో ఘనంగా నిర్వహించిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025 విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మీ ప్రసాద్ కళాశాల మేనేజర్ బాపిరాజు, వివిధ విభాగాల అధ్యాపకుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.హ్యాకథాన్‌లో మొత్తం362 జట్లు62 హార్డ్‌వేర్, 300 సాఫ్ట్‌వేర్ జట్లు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించాయి.హార్డ్‌వేర్ విభాగం భౌతికరూపంలో ఆఫ్‌లైన్ 18వ తేదీన,సాఫ్ట్‌వేర్ విభాగం ఆన్‌లైన్‌లో 19వ తేదీన నిర్వహించబడిందని తెలిపారు. విద్యార్థులు స్మార్ట్ ఆటోమేషన్ గ్రీన్ టెక్నాలజీ రోబోటిక్స్ సైబర్ సెక్యూరిటీ ఆరోగ్యరంగ టెక్నాలజీ విపత్తు నిర్వహణ వంటి విభిన్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించారుసివిల్ ఈఈఈ మెకానికల్ ఈసీఈ పీహెచ్ఈ బిఎమ్ఈ కెమికల్ సిఎస్ఈ ఐటీ ఏఐడీఎస్ విభాగాల అధ్యాపకులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించి అన్ని జట్ల ప్రదర్శనలను నిష్పాక్షికంగా పరిశీలించారు.మొత్తం362 జట్లలో 50 ఉత్తమ జట్లు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయని అన్నారు.ఎంపికైన జట్లకు జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 లో పాల్గొనే అవకాశం లభించనున్నదని తెలిపారు. హ్యాకథాన్ విద్యార్థుల్లో సాంకేతిక సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా దేశానికి అవసరమైన వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించే దిశగా ప్రోత్సహించిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలోకళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు టిఎల్ఎన్.సురేష్.కాంతారావు. డాక్టర్ మల్లికార్జున్.వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలీ

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 19)






శుక్రవారం ఎన్నికల సంగం కార్యాలయం నుండి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెంచు కుటుంబాల సమస్యలు పరిష్కరిస్తాం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్లికిచర్ల గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలచే గ్రామంలోని చెంచు కాలనిలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా గ్రామములోని చెంచు కాలనీని పరిశీలించారు.వారి యొక్క స్థితి గతుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు.వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారితో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది.చెంచు కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు,ఇళ్ల స్థలాలు రోడ్లు,కాలనీలోని డ్రైనేజీ,తాగునీరు,కమ్యూనిటీ భవనమును వారు పరిశీలించారు.వారికి కావలసిన సదుపాయాలను చేకూరుస్తామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్,ఆర్డబ్ల్యూఎస్ ఇఇ రవికుమార్,హౌసింగ్ డిఇ సయ్యద్ ముకారం,డిఈ సుబ్రహ్మణ్యం,ఏఇ అభిలాష్,బండవెల్లికిచెర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి జాంగీర్,మిషన్ భగీరథ ఇఇ,డిఇఇ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పై కేసు నమోదు

పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్
ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 19 )







పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామ శివారు నుంచి గురువారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం20 సెప్టెంబర్2025

## బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీలు

ప్రజా గొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్19//



నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బి.వి.ఆర్ ఐటి కళాశాలలో ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీలు విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే తెలిపారు. గ్రాడ్యుయేట్ స్టడీ అబ్రాడ్ సెంటర్ జివిఎస్ఎసి.జపనీస్ భాషా విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. 67 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈపోటీలో పాల్గొని జపాన్ సంస్కృతి సంప్రదాయాలు ఆవిష్కరణలను తమ కళాత్మక సృజనాత్మకతతో కాన్వాస్‌పై చిత్రీకరించారన్నారు.ఈ కార్యక్రమానికి సాగా యూనివర్సిటీ,జపాన్ ప్రొఫెసర్ డా.యుకియో నాగనో కురుమే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జపాన్ ప్రత్యేక ప్రొఫెసర్ డా. షుచి టోరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారిసమక్షంలో విద్యార్థులకు అధ్యాపకులకు జపాన్ విద్యాసంబంధ అంశాలు, సంస్కృతిపై మరింత లోతైన అవగాహన కల్పించబడిందని అన్నారు.ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులలో జపాన్ లోని ఉన్నత విద్య సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు జపాన్ జీవితంలోని వివిధ అంశాలైన అందమైన ప్రదేశాలు సాంస్కృతిక కట్టడాలు సంప్రదాయాలు ఆధునికతను చిత్రీకరించి చూపించారని అన్నారు.ఈపోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేసి,వారికళానైపుణ్యాన్ని గుర్తించారు.ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్య అవకాశాలు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునే విధంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు తమ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.విశాల దృష్టి కల మావిష్ణు విద్య సంస్థల చైర్మన్ కేవి విష్ణు రాజు ఉన్నత మైన ఆలోచనలకు ఈకార్యక్రమం ఒక ఉదాహరణ అని చెప్పారు.ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీకి వచ్చిన స్పందన పట్ల విద్యార్థులకు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విష్ణు విద్య సంస్థల డా.రాజు ఏడ్ల.జీఎస్ఏసీ శ్రీమతి కె.ప్రణీత జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోర.కళాశాల మేనేజర్ బాపిరాజు.సురేష్.మల్లికార్జున్. వివిధ విభాగాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టిఎల్ఎం మేళకు ఎన్నికైన నాగరాజు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా గొంతుక):



నేడు స్థానిక బాల భవన్ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాలో రాష్ట్ర స్థాయికి మల్దకల్ మండలం పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు రూపొందిం చిన నది – జీవన విధానం– గోదావరి నది టిఎల్ఎం ఎన్నికయింది. జిల్లా విద్యాశా ఖ అధికారి అబ్దుల్ ఘని గారి చేతుల మీదుగా మెమంటో మరియు సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య, మేళా కో ఆర్డినేటర్ ఎస్తార్ రాణి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అమీర్ పాషా, మహేష్, జడ్జిస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ కు ఆహ్వానం పలికిన కమీటీ సభ్యులు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 ( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగే ఉత్సవాలకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ గారి ఆలయ కమిటీ చైర్మెన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి కమీటీ డైరెక్టర్లు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగ శిరోమణి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

## రుద్రాంష్ పుట్టిన రోజు వేడుక అంగరంగ వైభవంగా

ప్రజా గొంతుక న్యూస్



మహబూబాబాద్ జిల్లా అన్నారం షరీఫ్‌లో శ్రీమతి, శ్రీ నాగలబోయిన అఖిల–వెంకటేష్ యాదవ్ ల కుమారుడు చిరంజీవి రుద్రాంష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి బంధువులు, స్నేహితులతో పాటు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, వరంగల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ గూడెపు ప్రభాకర్, ఆదర్శ యూత్ గౌరవ అధ్యక్షులు అంజి యాదవ్ హాజరయ్యారు.అదేవిధంగా సంఘ సభ్యులు శ్రీరామ్, దినేష్, ప్రశాంత్, సందీప్, ప్రవీణ్, రాములు, మహేందర్, అశోక్, యాకయ్య తదితరులు కూడా పాల్గొని చిన్నారి రుద్రాంష్‌కు ఆశీస్సులు అందించారు..

## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో టైలు బెల్టులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటూపాల్




చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆప్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ట్రెజరీ లయన్స్ చిలువేరు మంగయ్య దాతృత్వంతో విద్యార్థులకు టైలు బెల్టులు చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగినది. మన్మథ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలని మరియు నేటి బాలలే రేపటి పౌరులని నవ సమాజ స్థాపనకు చేయూతనియాలని అన్నారు. అలాగే దాత సిలివేరు మంగయ్యని అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాస్ జగన్, ఎంఈఓ గురువారావు,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మహమ్మద్ పాషా వెంకటేశం వేముల నరసింహ బోలోజు రాజు చారి చింతల ప్రభాకర్ రెడ్డి సిలివేరు శివ తదితరులు పాల్గొన్నారు.

## “చలో జీతే హై” డాకుమెంటరీ వీక్షించిన బీజేపీ నేతలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 ( ప్రజా గొంతుక )



భారతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్రమోడీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ “ఛలో జీతే హై” సుచిత్ర దగ్గర టీ.ఎన్.ఆర్ సినీ పోలీస్ నార్త్ సిటీ థియేటర్లో ప్రదర్శన జరిగింది. ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, పులి బాలరాం, కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత ,రమేష్ 132 డివిజన్ ,రమేష్ 129 డివిషన్ సతీష్ రంగంపేట,శ్యాం కిరణ్ ఇతర స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.ప్రధాని బాల్యం నుంచి, దేశ సేవలోకి అడుగుపెట్టిన విధానం వరకు ప్రేరణాత్మక ఘట్టాలను చూపించే ఈ డాక్యుమెంటరీ ప్రతి భారతీయుడు తప్పక చూడదగినది.ముఖ్యంగా ఈ సినిమా ఉచితంగా అందరికీ చూపించబడుతుంది.ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయులతో కలిసి ఈ డాక్యుమెంటరీని వీక్షించి, ప్రేరణ పొందాలని మనవి.

## హన్మకొండలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజా గొంతుక డెస్క్ 19( సెప్టెంబర్):



హన్మకొండ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు రజిని గారు, హరి శంకర్ గౌడ్ గారు, జానయ్య గారు, సూర్య రావు గారు, అశోక్ గారు, మధు గారు, భావన గారు, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు , అఖిల్ పాషా గారు, శివ వీర రెడ్డి గారు, రమేష్ యాదవ్ గారు, నగేష్ గారు,సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఏఈ చక్రపానికి ఉత్తమ ఇంజనీరింగ్ అవార్డు

శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. భారతరత్న డాక్టర్ మోక్షగుండం వెంకటేశ్వరయ్య జయంతి సందర్భంగా మహేశ్వరం ఏఈ చక్రపానికి ఉత్తమ ఇంజనీరింగ్ అవార్డు వచ్చినందుకు మహేశ్వరం మండల్ విద్యుత్ ఏ ఈ చక్రపాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్

## ఫిట్నెస్ లేని వాహనాలను అమ్ముతూ సామాన్య ప్రజల ప్రాణాలతో-

-చెలగాటమాడుతున్నకంపెనీ యాజమాన్యం--వారిపైన తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్-

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా గొంతుక ):



బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యఈ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని న్యూ హౌషింగ్ బోర్డ్ కాలనీ దగ్గర షోరూం దగ్గర బాధితుడు బీసన్న చేపట్టిన నిరసన దీక్ష తొమ్మిదో రోజు కార్యక్రమంకు హాజరై బీఆర్ఎస్ పార్టీ పక్షాన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.. అనుభవం లేని టెక్నిషన్స్.?కష్టమర్ల జీవితాలతో ఆటాడుకుంటున్న మహేంద్ర కంపెనీ యాజమాన్యం హోలియా దాసరి బీసన్న ఊరూరు తిరుగుతూ జీవనం సాగించే వ్యక్తి తను తిరగడానికి ఇబ్బంది అవుతుందని అప్పులు చేసి మహేంద్ర సుప్రో మాక్స్ బండి తీసుకున్నాడు, కానీ 15 రోజులకే తన జీవితాన్ని ఆ బండి రోడ్డు పాలు చేస్తదని ఊహించలేదు. స్టీరింగ్ లోపం, స్టిరింగ్ హార్డ్ గా ఉన్న బండి తనకి ఇవ్వడం వల్ల స్టీరింగ్ తిరుగాక పోవడం వల్ల ఆక్సిడెంట్ అయ్యి తన జీవితాన్ని నాశనం చేశారు. షోరూం వాళ్ళ నిర్లక్ష్యానికి తన చెయ్యి పోగొట్టుకొని రోధిస్తున్న బీసన్న గారికి షోరూమ్ వాళ్ళు వెంటనే దిగివచ్చి 20 లక్షల రూపాయల నష్టపరిహారంగా ప్రకటించాలని అలాగే కొత్త బండి ఇవ్వాలని కోరారు జోగులంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాకు చెందిన హొలియా దాసరి బిసన్న గత ఏడు రోజుల నుంచి నిరసన చేస్తున్న పట్టించుకోని మహేంద్ర షోరూం యాజమాన్యం నిర్లక్ష్యపు సమాధానం తో దాటవేస్తున్న మహేంద్ర యాజమాన్యం.జాతర్లలో గాజులు బొమ్మలు అమ్ముకుని బ్రతికే మమ్ములను గాజు బొమ్మలాగా ఆటాడిస్తున్న మహేంద్ర షో రూమ్ యాజమాన్యం.వాహనం తీసుకున్న కొత్తలో లోపాలు ఉన్నాయని సర్వీస్ సెంటర్ కి వస్తే సర్వీస్ పేరుతో మూడు నెలలుగా వాహనం తమ వద్దే ఉంచుకొని నా సమస్యను పరిష్కరించకుండా నన్ను మానసిక శోభకు గురి చేస్తున్నారు వాహనం తీసుకున్న రోజు నుండి సమస్య ఉందని ఎన్నిసార్లు సర్వీస్ సెంటర్ కు వచ్చిన నా సమస్యను పరిష్కరించలేకపోయారు ఎన్నిసార్లు నా సమస్యను పరిష్కరించండి అని మొరపెట్టుకున్న నిర్లక్ష్యపు సమాధానం తో దాటవేశారు ఏం జరుగుతుందో తెలియక అమ్మానాన్నలతో పాటు రోడ్డు మీద కూర్చొని నిరసన తెలుపుతున్న చిన్నారులు అయినా మహేంద్ర షో రూమ్ యాజమాన్యం కనికరించడం లేదు.వర్షానికి సైత%శీ% లెక్కచేయకుండా న్యాయం కోసం నిరసన తెలుపుతున్న అమ్మానాన్నలకు తోడుగా ఉంటున్న చిన్నారులు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మరియు వివిధ ప్రతిపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జనసంద్రంగా కెఎల్ఆర్ ఆఫీసు

ఓడినా – గెలిచినా... జనం మధ్యే కిచ్చెన్నసమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో... కేఎల్ఆర్ ఆఫీసు వస్తుంటే జనసంద్రంగా మారుతుంది తుక్కుగూడ కార్యాలయం.జనం మధ్యే జీవితం గడిపే కిచ్చెన్నకు పేద ప్రజలు కనిపిస్తే చాలు... అక్కడే ఆగి వాళ్ల సమస్యలకు పరిష్కారం దొరికే వరకు కదలడు. అధికారులు, సిబ్బందికి ఉరుకులు పరుగులు పెట్టిస్తారు.విద్యా – వైద్యానికి సొంత డబ్బులు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలను లక్ష్మారెడ్డి ఆదుకుంటారు. (లీడిండియా)పార్టీలకు అతీతంగా తన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ సహాయం చేస్తారని ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు సైతం పదేపదే చెబుతుంటారు.లీడర్ల కంటే పేద ప్రజల సమస్యలు తీర్చినప్పుడే అసలైన సంతృప్తి అంటారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిధులు తెచ్చే దమ్ములేక శిలాఫలకలపై పేర్లు మార్చుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 19) :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న నీళ్ల నిధులు నియామకాలు తెచ్చే దమ్ము లేక తెచ్చిన పనులు పై నిధులు తెచ్చే తెలివి లేక శిలాఫలకాలపై పేర్లు మార్చుకుంటూ పోతే ఎలా అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండిపడ్డారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి నేను కొప్పుల గ్రామం నుండి పరకాల నేషనల్ హైవే మధ్యన చలివాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు %బూణఖీ% 2023-24 నుండి రూ.574 లక్షలు మరియు కొప్పుల గ్రామం నుండి పరకాల వరకు బిటీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.585 లక్షలు మంజూరు చేయించి, టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తే జరుగుతున్న పనులను ఆపివేసిన ప్రస్తుత ఎమ్మెల్యే నిస్సిగ్గుగా నేను నిధులు తెచ్చిన అంటూ మేము వేసిన శిలాఫలకాల పక్కనే శిలాఫలకాలు వేసి ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేయడం ఏంటని ఏద్దేవా చేశారు ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు గడిచిపోయిన కూడా ఎక్కడి పనులు అక్కడే రైతుల సమస్యలు కూడా పట్టించుకోని ఎమ్మెల్యే దండ సత్యనారాయణ రావ్ అని మండిపడ్డారు అనంతరం జోగంపల్లి గ్రామం నుండి మైలారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు హుస్సేన్ పల్లి నుండి మైలారం వరకు వయా పెద్ద చెరువు కట్ట మీదుగా కోటి అరవై లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించడం జరిగింది.కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇష్టరాజ్యంగా పనులు చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకులకు సహకరించని అధికారులను ట్రాన్స్ఫర్ చేయిస్తూ వారిపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారు.అదే విదంగా ఎస్సిలకి సంబంధించిన స్మశాన వాటికను కూడా ఆక్రమించుకున్నారుఇ రిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సందర్భంగా వారితో పాటు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ,మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భవన నిర్మాణ కార్మిక సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా 4 మహాసభలు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. కొండూరు రోడ్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ ద్వారా ఫంక్షన్ హాల్ నందు మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు మాట్లాడుతూ సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక చట్టం, ఐక్యత పోరాటాల పట్టిమవలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు తద్వారా సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. లేబర్ కోడ్ రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం. కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు పని సమయాలలో మరణించిన, సహజ మరణాలతో పాటు పూర్తి అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు, చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడమే మానేశారు, దీంతో నిర్మాణరంగా కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని. భవన నిర్మాణరంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైమూలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్లు, పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అడ్డాల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అమలులో అవినీతిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. గత పోరాటాలను సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు ఈ మహాసభలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే స్వాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కూరెళ్ళ నరసింహ, చీమకండ్ల శ్రీరాములు, గుణముని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణి, ఆర్ మల్లేశం, రామచంద్రం, గాదె కృష్ణ, మారయ్య, జాంగిర్, నెలికంటి నరసింహ, సైదులు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్..ప్రతి పౌరుడి బాధ్యత : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 19(ప్రజాగొంతుక) :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్ అధ్యక్షతన గోపనపల్లి తండాలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని పరిసరాలను శుభ్రపరిచి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్లీన్ ఇండియాను సాధించాలన్న సత్సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ మిషన్కు శ్రీకారం చుట్టారని అన్నారు. బహిరంగ మలవిసర్జనను అరికట్టడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఈ మహా ప్రస్థానం కొనసాగిందని తెలిపారు. ఇప్పటివరకు 10 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించబడి, 6 లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ విజయవంతం కావచ్చని సూచించారు. జిహెచ్ఎంసి నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు నగర సౌందర్యానికి కూడా ముడిపడి ఉందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పరిశుభ్రత ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, నగరానికి మంచి పేరు వస్తుందని, ప్రపంచవ్యాప్తంగా భారత్కు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి క్లీన్ ఇండియా మిషన్ను తన బాధ్యతగా భావిస్తేనే నిజమైన స్వచ్ఛ భారత్ సాధ్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రజలకు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, నరసింహారావు, శేఖర్, సుమన్, తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, రాజు, కృష్ణ నాయక్, గోవింద్, విజయ్, కళ్యాణ్, విశాల్ సింగ్ స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలికార్పొరేటర్రాగం

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 19(ప్రజాగొంతుక) :



విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షిల్డ్ లు బహుకరించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విత్తనోత్పత్తి శిక్షణ


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




"ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమంలో భాగంగా ఈ వానకాలం సాగుకి ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు వరి మరియు పెసర విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ రోజు ఓదెల మండలంలోని పోత్కపల్లి మరియు శానగొండ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి మరియు పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కో - ఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త డా. బి. హరికృష్ణ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు విత్తనోత్పత్తిలో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ఓదెల హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక!

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




స్థానిక ఓదెల హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న సూర్యచంద్ర ఈ ఏడాది రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం అనేది పాఠశాల మరియు ప్రాంతీయ క్రీడా వర్గాల కోసం గర్వకారణంగా నిలిచింది. ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ, సూర్యచంద్ర రాష్ట్రస్థాయిలో చూపించిన నైపుణ్యం అతని కృషి మరియు పట్టుదల ఫలితం అని, జాతీయ స్థాయిలో కూడా అద్భుతమైన ప్రదర్శన చేసి పేరును వెలికితీయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు మరియు సమస్త సిబ్బంది సూర్యచంద్రకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ ఘనత పాఠశాలకే కాకుండా సంపూర్ణ గ్రామసమాజానికి గర్వకారణం అని పేర్కొన్నారు.రాజేందర్ రెడ్డి, పిడి తెలిపారు, ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు జరిగనుండగా, సూర్యచంద్ర తన ప్రతిభను దేశమంతా గుర్తింపు పొందే విధంగా ప్రదర్శించాలని కోరారు. పాఠశాల సమస్త ఉపాధ్యాయులు, కోచ్లు మరియు మిత్రులు అతడిని ప్రోత్సహిస్తూ, విజయవంతమైన క్రీడా ప్రదర్శన కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఓదెల హైస్కూల్ కుటుంబం సూర్యచంద్ర విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, రాష్ట్రస్థాయి క్రీడా వేదికపై ఆయన చూపే ప్రతిభ పాఠశాల, గ్రామం మరియు రాష్ట్రానికి గర్వంగా నిలుస్తుందన ఆశపడుతుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం20 సెప్టెంబర్2025

# ఇంద్ర పాల ముత్యాలమ్మ దేవస్థాన నిర్మాణముకు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో ఆనాదిగా పూజలు అందుకుంటున్న ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి నూతనంగా దేవస్థాన నిర్మాణానికి సంబంధించి పలు కుల సంఘాలు దేవస్థానం ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుమ్మరులు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఘనంగా అన్ని కులాల వారు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దీనిలో భాగంగా గుడి నిర్మాణం కు త్వరలో కమిటీని ఏర్పాటు చేసుకొని గుడి నిర్మాణానికి పూనుకుంటామని తెలిపారు. విజయదశమి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 22వ తేదీన శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికిగాను త్వరలో ఉత్సాహ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఘనంగా దసరా ఉత్సవం ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో పలు కుల సంఘాల పెద్దలు చింతకింది అంజయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎరుకల భీమయ్య గౌడ్, ఎర్రసాని సతీష్ యాదవ్, ఎరుకల నరేష్ గౌడ్, చింతకింది శేఖర్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,పల్చం ఉత్తరయ్య ముదిరాజ్, పాశం రామాంజనేయులు ముదిరాజ్, పాలకుర్ల స్వామి గౌడ్, ముత్యాల మోహన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, చెరుకు శివ గౌడ్, మారుపాక నాగరాజు, మారుపాక నరేష్, పల్చం సత్యం, లోకమోని మల్లేష్, సురిగి రాములు, భరత్ కుమార్, నరసింహ చారి, అనంతుల నరసింహ, ఎరుకల రాములు, రాజపేట శ్రీశైలం, ఎరుకల వెంకటేశం, మహిళలు ఆవుల అండాలు, బాలమణి, మారుపాక యాదమ్మ, కేతమ్మ, శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు.. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ పారె నీటి ప్రవాహం లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి రజని జయపాల్ దిలీప్ శర్మ హరి మధుకర్ పి తిరుపతి రమేష్ అనురాధ సుజాత శారద తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి.ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన సరస్వతి పుత్రుడు కెబి.రాములు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా దోమ మండలం మల్లె పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో పది నెలల పాటు ప్రధానోపాధ్యాయులుగా కె బి. రాములు వీధులు నిర్వహించి నేడు ఉద్యోగ పదవి విరమణ పొంది అందరి మన్ననలు పొందడం గర్వంగా ఉందని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప మరియు ఉపాధ్యాయులు రాజు,గోపాల్,ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని తెలుపుతూ జిల్లాలో ప్రతి పాఠశాలకు ఆదర్శంగా కెబి. రాములు నిలవడం గొప్ప విషయమని అన్నారు.పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని గ్రామంలోని గ్రామ పెద్దల సహకారంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ వారి యొక్క సేవలను తలపిస్తూ వచ్చారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఉద్యోగి తన జీవితంలో ఉద్యోగ విరమణ పొందడము తప్పనిసరని తెలిపారు.కెబి.రాములును చూసి ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు పాటించాల్సిన విషయాలు చాలా ఉన్నాయని సూచించారు.వాస్తవానికి రాములు విద్యారంగంలో నిజమైన సరస్వాతి పుత్రుడిగా వెలుగొందాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల విద్యా అధికారులు,జిల్లా పిటిఆర్టి అధ్యక్షులు,కార్యదర్శులు,మండల సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు,వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,పాఠశాల అధ్యాపక బృందం,పదవి విరమణ గ్రహీత కుటుంబ సభ్యులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రిసబితాఇంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఎమ్మెల్యే, సంబంధిత మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తరువాత విద్యార్థులతో సబితా ఇంద్రారెడ్డి మాటామంతీ జరిపి, పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాలి కానీ, దొడ్డు బియ్యాన్ని వాడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. “సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో బ్రతికిస్తున్న రేవంత్ సర్కార్ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు క్షీణిస్తున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, స్వంతంగా ఖర్చు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్న పరిస్థితి ఉందని అక్కడి సిబ్బంది ఎమ్మెల్యేకి వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, “ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని” డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ మరియు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న ప్రిన్సిపాల్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నిజయోకవర్గంలో.. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ వచ్చి ఈ సందర్భంగా మాట్లాడుతూ,గత వారం రోజులుగా వివిధ వార్త పత్రికలలో వచ్చిన అవినీతి కథనాల గురించి పాఠశాలను సందర్శించిన మని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అని అన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిధులకు ఛైర్మన్ గా ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ మోడల్ స్కూలులో జరిగిన అవినీతిపై ఆర్డీఓ స్థాయి అధికారిని విచారణాధికారిగా నియమించి సమగ్ర దర్యాప్తు చేసి ప్రిన్సిపాలుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలిలి డిఇఓనీ అధికార పార్టీ రాజకీయ నాయకులు మరియు కొంత మంది వ్యక్తులు ఒత్తిడి చేస్తున్నందున డిఇఓపై నమ్మకం లేదుఅవినీతి గురించి ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు ఇస్తున్న ప్రిన్సిపాల్అంతా డిఇఓ గారికే తెలుసు,నాకు సంబంధం లేదని బుకాయిస్తున్న ప్రిన్సిపాల్ఏ ఒక్క ఆధారం చూపించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్న ప్రిన్సిపాల్స్కావెంజర్ల అవుట్సోర్సింగ్ ఉద్యోగి ఆగడాలను మరియు పాఠశాల వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం మరియు అతని అసభ్య ప్రవర్తన గురించి నిలదీస్తే సమాధానం చెప్పని ప్రిన్సిపాల్ అక్టోబర్ 2024 నుండి నేటి వరకు మధ్యాహ్న భోజనం తినని విద్యార్థుల పేరు మీద ప్రతి రోజు 100 మంది పేరు మీద చేసిన నకిలీ బిల్లుల పేరు మీద లక్షల్లో ప్రభుత్వ ధనం దోపిడీ సెప్టెంబర్ 2024 నుండి ఏ రోజు కూడా అసెంబ్లీకి రాని ప్రిన్సిపాల్ మరియు వచ్చిన రోజు కూడా తొందరగా వెళ్ళడం మరియు అనధికారికంగా ఆన్ డ్యూటీ పేరు మీద దుమ్మా కొట్టడం ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపం వలన విద్యార్థుల్లో లోపించిన క్రమశిక్షణ మరియు దారుణంగా పడిపోయిన విద్యా ప్రమాణాలు డీఈఓను మరియు ఎంఇవో ని ప్రభావితం చేసి ప్రిన్సిపాలుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా ఒత్తిడి చేస్తున్న కొంత మంది రాజకీయ నాయకులుపై విషయాలన్నిటి గురించి కలెక్టర్ మరియు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ,మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ, మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ మాజీ మండల ఎమ్మార్పీస్ అధ్యక్షులు జంగయ్య మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ మరియు తదితర కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు

# శ్రీ లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి గ్రామంలో ఉన్నటువంటి శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శనం చేసుకున్న మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల మాజీ ఎంపీపీ వెలగ సుజాత రాజశేఖర్ రెడ్డి ,( టీపీసీసీ ) జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, ఆరేగూడెం మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్ ,కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ తొర్పునూరి లింగస్వామి గౌడ్ దర్శనం చేసుకున్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందులో కృషి ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, అకాడమిక్ పరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , మరియు మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల తనిఖీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రాథమిక పిల్లలకు కనీసం చదవడం, రాయడం వచ్చేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు డిజిటల్ తరగతులు ద్వారా బోధన జరగాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాల సాధన కోసం దసరా తర్వాత అక్టోబర్ 6 నుంచి సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్తు, అంతర్గత/అప్రోచ్ రోడ్డు , టాయిలెట్స్ మొదలగు కనీస వసతుల ప్రస్తుత స్థితిగతుల పై ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి సంబంధిత మండల ఏఈ తో కలిసి రిపోర్ట్ తయారుచేసి అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఉపాధ్యాయులు సమాజానికి దిశానిర్దేశకులు : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 19(ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండా ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 37 సంవత్సరాలుగా విద్యారంగంలో తన అహర్నిశల కృషితో విశిష్ట సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సక్రు సబవత్ ఉద్యోగ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం జ్ఞానం పంచేవారే కాకుండా సమాజానికి దిశానిర్దేశకులు, విద్యార్థుల భవిష్యత్ శిల్పులు అని అన్నారు. సక్రు సబవత్ తన దశాబ్దాల విద్యా ప్రస్థానంలో అనేక తరాలను సన్మార్గంలో నడిపించి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతి గ్రామ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. అదనంగా, ఉపాధ్యాయులే దేశాభివృద్ధికి మూల స్తంభాలు అని, వారి త్యాగం, కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, నరసింహారావు, శేఖర్, సుమన్, తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, రాజు, కృష్ణ నాయక్, గోవింద్, విజయ్, కళ్యాణ్, విశాల్ సింగ్ స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గరీబ్‌పేట్ గ్రామస్తులకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19/ కొత్తగూడెం:




సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్ )భాగంగా గరీబ్‌పేట్ గ్రామంలోని ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజలకు 15 సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జీఎం షాలెం రాజు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అందించిన సోలార్ స్ట్రీట్ లైట్లను అవసరమైన ప్రాంతాల్లో అమర్చుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.సంస్థ చైర్మన్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాలు, డైరెక్టర్ (పి%ఆ%పి) కె. వెంకటేశ్వర్లు సహకారంతో ఈరోజు 15 సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు, 4 విద్యుత్ స్తంభాలు, మరియు 100 ట్రీ గార్డ్సను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓ టు జీఎం జి.వి. కోటిరెడ్డి, వీకే కూల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, గరీబ్‌పేట్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రోహిణి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా దుర్గామాత ఆగమన శోభయాత్ర..

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆగమన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ సిద్ధార్థ స్కూల్ పక్కన ఏర్పాటు చేయనున్న కనకదుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం సాయంత్రం వినూత్న రీతిలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవాలయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వేశాధారణ కళాబృందాలతో నృత్యలు, ప్రత్యేక అలంకరణలో విద్యుత్ దీపాలు, కోలాట బృందాలు, డప్పు చప్పుళ్లు, ఆర్కెస్ట్రా మేళతాలాలతో కోర్టు చౌరస్తా, శంకర్ విలాస్ సెంటర్, ఎంజి రోడ్డు, తెలంగాణ తల్లి, కొత్తబస్టాండ్ మీదుగా నెహ్రూ నగర్ లో దేవీ నవరాత్రులు నిర్వహించనున్న మండపం వరకు శోభయాత్ర సందడిగా నిర్వహించారు.

## సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల ప్రకారం, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు ఈ నెల 21న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్నాయి. జిల్లాకు చెందిన ఐదుగురు సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఈ ఎంపికలు నిర్వహిస్తారు.ఈ ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, మహబూబ్‌నగర్‌లో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ పోటీలకు పంపించనున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులు ఈ ఎంపికలకు సకాలంలో హాజరు కావాలని కమిటీ సభ్యులు కోరారు. క్రీడాకారులు తమతోపాటు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను తీసుకురావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం, క్రీడాకారులు 9849418849, 994944655, 9441236384 నెంబర్లను సంప్రదించవచ్చు.

## పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం శుక్రవారం రోజున నూతన తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జారీ చేసారు. పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ సస్పెండ్ కావడంతో, మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న ఆనంద్ కుమార్ పెగడపల్లి మండల ఫుల్ అడిషనల్ ఛార్జ్ తహసీల్దార్ గా స్వీకరించారు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతిఒక్కరికీ చేరువయ్యేల చేస్తానన్నారు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమనుకలవవచ్చు అని సూచించారు. మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాననీ తెలిపారు.




## విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎఫ్.ఆర్.ఎస్, పాఠశాలలో వసతుల కల్పన, అకాడమిక్ ప్రోగ్రెస్ పై వివరాలు తెలుసుకుని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని, ప్రతి రోజూ కనీసం 90 శాతం మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాడమిక్స్ పరంగా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డీఈవో మాధవి, జి.ఈ.సి.ఓ.కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి అరుణ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్




తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణ రావు గారి ఆధ్యర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పుకొని నేటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి ముందస్తు స్థానిక ఎన్నికలకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్దలు మహిళలు యువకులు ప్రజలు సిద్ధంగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు చేనల్ల అరుణ్ కుమార్ తెలిపారు

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి...రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితా ను, 2025 ఓటర్లు జాబితా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలలో పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించడం జరుగుతుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈ ఆర్ ఓ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ విభాగం విజయ్, పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## బాలాపూర్ స్మశాన వాటికలో పనులను పర్యవేక్షించిన పారిజాత నరసింహారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలను మాజీ మేయర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పరిశీలించారు.గతంలో కౌన్సిల్‌లో ఆమోదించబడిన తీర్మానాలకు అనుగుణంగా చేపట్టిన పనులు,ఇంకా పూర్తి చేయవలసిన పనులను అధికారులతో సమీక్షించారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం,గేటు ఏర్పాటు,చెట్లతో కూడిన పరిసరాల శుభ్రత, మిగిలిపోయిన సీసీ రోడ్డు పనుల పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి,డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 20 సెప్టెంబర్ 2025



## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19/ కొత్తగూడెం :

పెదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హెూదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం.ఎంఈఓ మనోహర్

ఉత్కంఠ భరితంగా 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు కొనసాగాయి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గణ సత్కారం. ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేత ఇండియన్ హైడ్స్ చైర్మెన్ సేవలు స్పూర్తి దాయకం షాద్ నగర్. సెప్టెంబర్ 19(ప్రజా గొంతుక)



షాద్‌నగర్ పట్టణంలో విద్యార్థుల క్రీడా ప్రతిభ మరోసారి వెలుగుచూసింది. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని 20 పాఠశాలలకు చెందిన 550 మంది విద్యార్థులు పాల్గొన్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి మండల స్థాయి పోటీలు రెండు రోజులపాటు (సెప్టెంబర్ 18, 19) ఉత్కంఠభరితంగా జరిగి ఘనంగా ముగిశాయి.వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి ఆటలలో 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పోటీ పడి తమ ప్రతిభను చాటారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ మనోహర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినితో కలిసి విజేతలైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు.ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ ...క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పునాది. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలలోనూ ముందుకు రావాలి. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే పోటీల నిర్వహణలో మౌలిక వసతులు కల్పించి సహకరించినందుకు పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినికి ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనసత్కారం చేశారు. క్రీడా రంగానికి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సమాజానికి ఆదర్శనీయమన్నారు.క్రీడలు కేవలం ఆటపాటలు కాదు, అవి ఓర్పు, క్రమశిక్షణ, జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ మేటి కావడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రతి ఆటలో గెలుపు, ఓటమి సహజమే కానీ క్రీడాస్ఫూర్తి మాత్రం జీవితానికి పాఠమవుతుంది.ఈ కార్యక్రమంలో ఇండియన్ హైడ్స్ డైరెక్టర్స్... మహేష్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ , (ఎస్ జి ఎఫ్) షాద్‌నగర్ జోన్ సెక్రటరీ వి. బాలయ్య, మాజీ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, లక్ష్మణ్, సంగీత, సుజాత, శ్రీలత, చంద్రశేఖర్, రవికుమార్, నర్మద, రాధిక , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మల్యాల మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం

ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 19



మల్యాల మండలంలోని చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. అలాగే పలు కుల సంఘం భవనాలకు, అంగనవాడి కేంద్రాలకు, మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.. మల్యాల లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, దారం ఆది రెడ్డి, లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, శనీగరపు తిరుపతి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మేక లక్ష్మణ్, సింగల్ విండో చైర్మన్లు చంద్రశేఖర్, ముత్యాల రామలింగ రెడ్డి, మిట్టి శ్రీనివాస్, కనకట్ల జలంధర్ కులకాని మారుతి, ముప్పరపు సాగర్, సొంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, నాగుల పేట సంజీవ్, హరినాథ్, నలుగొండ సురేష్, ప్రసాద్ ,ఎండి ఇమామ్, మరాటి లక్ష్మీనారాయణ, సుల్తాన్ సుదర్శన్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, యాగండల సుమన్ గౌడ్, కిషన్ రెడ్డి,సుల్తాన్ లచ్చయ్య, తిరుపతి, రమేష్ నరసయ్య, ముద్దం శ్రీనివాస్, నరేష్, రాశ్వర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్సాహం ప్రదర్శించిన విద్యుత్ అధికారులు వినియోగదారుల ఆగ్రహం

– పాత బకాయిలు లేని వారికీ కనెక్షన్లు కట్– బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక చార్జీలు– రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



T G N P D C L
Electricity Bill Cum Notice
Version: 25.09.002
09/09/2025
Bill No: 1937
ERO: ERO/RURAL/JAGITYAL(3022)
SC No. 21601-01141
SC No. 11423488
DHANAREKULA RAJANI A
D.No. 5-100
BHOOPATHIPOOR
Cat:1-B(2) Domestic Ph:1
Contracted Load: 3.0 KW
Meter No: 02927237(IRDA) MF: 1
STR Code: 21601-SS-0038
Pole No: B 13

| | Date | Sts | Reading |
|---|---|---|---|
| Present KWH | 09/09/25 | 01 | 15387 |
| Previous KWH | 05/08/25 | 01 | 15158 |

KWH Units: 229 Days: 35
BILLED UNITS: 229
Average Month Units: 202.83
Recorded MD 1.90 KW

| | |
|---|---|
| Energy Charges | 1180.90 |
| Fixed Charges | 30.00 |
| Customer Charges | 100.00 |
| Electricity Duty | 13.74 |
| Interest on ED | 0.00 |
| Surcharge | 0.00 |
| ACD Surcharge | 0.0 |
| FSA/FCA Charges | 0.0 |
| Adjustment | 0.00 |
| SD Amount | 0.00 |
| Loss/Gain | 0.36 |
| Bill Amount | 1325.00 |
| Arrears As on 31-03-2025 | 0.00 |
| After 01-04-2025 | 0.00 |
| Total Due | 1325.00 |
| MATS Amount | 0.00 |
| Subsidy/Unit | 2.60 |
| Subsidy Amount | 595.40 |
| Due Date | 23/09/2025 |
| Disc Date | 08/10/2025 |
| Last Paid Date | 05/08/2025 |
| Last paid Amt | 665.36 |

Grievance Redressal
CALL 1912
(or)
18004250028

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో విద్యుత్ బకాయిల వసూలు కోసం పై అధికారుల ఆదేశాల మేరకు గురువారం విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.గత కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించని వారి నుండి బకాయిలను వసూలు చేయాలని, చెల్లించనట్లయితే కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు.కానీ సెప్టెంబర్ నెల బిల్లులకు 23-09-2025 వరకు గడువు ఉండగా, కొందరి ఇళ్లలో కనెక్షన్లు కట్ చేయడం స్థానికుల ఆగ్రహానికి దారితీసింది. “పాత బకాయిలు లేవని చెప్పినా వినకపోవడం, నెలసరి బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక బిల్లులు రావడం, రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది కలగడం జరుగుతోంది” అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు.బిల్లుల వసూళ్లలో చూపిన ఉత్సాహం, బిల్లులు సకాలంలో జారీ చేయడంలోనూ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






పెద్దపెల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐ డిసి ఈ ఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మందుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుష్మ సూచన మేరకు స్వచ్ఛత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భూపతిపూర్ గ్రామం లో ప్రజలకు వర్ష కాల సమయంలో అనారోగ్య సమస్యలు మరియు వివిధ రకాల అంటు వ్యాధులు రాకుండా ఉండటానికి ఏఎన్ఎం జలజ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ హరికృష్ణ ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, ఆశ వర్కర్లు రాధ,ప్రశాంతి పాల్గొన్నారు.



## శివాల మర్రి పునరనిర్మాణం

ప్రజా గొంతుక ఐనవోలు

అయినవోలు మండల కేంద్రంలో మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్తర ద్వారా సమీపంలో 200 సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న శివాల మర్రి ఇటీవల కురిసిన వర్షాలతో కూకటివేళ్లతో సహా శివాల మర్రి నేలకొరిగింది దానిని స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పునర్నిర్మాణం చేయాలని అటవీశాఖ అధికారులు దేవస్థానాధికారులు సంప్రదించి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా సాంకేతిక పరిజ్ఞానంతో మర్రి చెట్టును తిరిగి నిలబెట్టాలని భావించారు ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గొల్లపల్లి మధు నూతన సాంకేతిక యంత్రాల సహాయంతో శివాలమరిని తిరిగి నిర్మితం చేశారు మళ్లీ జీవం పొందేలా పలు చర్యలు చేపట్టారు దీంతో గ్రామస్తులు భక్తులు హర్షం వ్యక్తం చేశారు ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయానికి శివాల మర్రి నిలువెత్తు సాక్ష్యం అని దానిని పునర్నిర్మించడం భక్తుల ఆధ్యాత్మికతను పెంపొందించడం గా భావిస్తున్నట్లు చెప్పారు

## బాలికల పాఠశాల లో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్





వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిధిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. వారు మాట్లాడుతూ బతుకమ్మ సంబరాల ప్రముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాలకు సంబందించిన పలు సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి అనుమాలా మంజుల, బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఎంపిడిఓ కృపాకర్, ఎస్సై ఉమాసాగర్, ఆర్.ఐ రాజేశ్వరి, స్కూల్ ఇంచార్జి జ్యోతి, పాఠశాల సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్ పో 2025 ఘనంగా ప్రారంభం.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎక్స్ పో ను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,, ఫోటో మరియు వీడియోగ్రాఫర్స్ సమాజంలో విశేషమైన పాత్ర పోషిస్తున్నారని, ప్రతి వేడుకను, ప్రతి చరిత్రను భవిష్యత్తు తరాలకు నిలుపుదల చేసే ముఖ్య వృత్తి ఇదని అన్నారు. ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియోగ్రాఫర్స్ సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఇలాంటి ఎక్స్ పోల ద్వారా కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడం వృత్తి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కూడా పాల్గొనడం ఈ ఎక్స్ పో కు ప్రత్యేకతని అన్నారు.ఈ కార్యక్రమంలో 200 పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయబడి, ఫోటో మరియు వీడియో రంగానికి సంబంధించిన కెమెరాలు, లైటింగ్, డ్రోన్స్, సాఫ్ట్‌వేర్స్, ప్రింటింగ్ టెక్నాలజీ వంటి విభిన్న ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్ పోలో వేలాది మంది ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ పాల్గొన్నారు.



## మహేశ్వరం మండలంలో క్వాక్ క్లినిక్ పై దాడి నిషేధిత మందులు స్వాధీనం

డ్రగ్స్ కంట్రోల్ దాడి  పెద్దపులి నాగారంలో అక్రమ మందుల జప్తు
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం  పెద్దపులి నాగారం గ్రామంలోని ఒక క్వాక్ క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.ఈ సందర్భంగా అమ్మకానికి అక్రమంగా నిల్వ ఉంచిన వివిధ రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు.వైద్య అర్హతలు లేకుండా అక్రమంగా నడుపుతున్న క్లినిక్‌పై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఇలాంటి క్వాక్ క్లినిక్‌లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, అనుమతి ఉన్న ఫార్మసీలు, ఆస్పత్రుల ద్వారా మాత్రమే ఔషధాలు కొనుగోలు చేయాలని సూచించారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ఓసిలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

3.40 లక్షల రూపాయల సహాయం లబ్ధిదారులకి అందజేత
షాద్ నగర్. సెప్టెంబర్ 19(ప్రజా గొంతుక)

కొందుర్గు :ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులు మరియు ఎల్ఓసిలు లబ్ధిదారులకు అందజేశారు. కొందుర్గు మండలం వెంకిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి, టేకులపల్లి గ్రామానికి చెందిన డి. జ్యోతిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందించారు.అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ. కురుమన్నకు రూ.2,00,000 ఎల్ఓసి, చిన్నచింతకుంట మండలానికి చెందిన కే. రాముల నాయక్‌కు రూ.1,10,000 ఎల్ఓసి మంజూరయ్యాయి.కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పీటీసి వారసుడు రామకృష్ణ, సీనియర్ నేత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజా రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య, బాబురావు, నర్సింహ, వెంకటేష్, శేఖర్, మనయ్య తదితర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# కొందుర్గు దర్గాలో ఉర్సు ఉత్సవాలు

## ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





షాద్ నగర్. సెప్టెంబర్ 19(ప్రజా గొంతుక)కొందుర్గు మండల కేంద్రంలోని దర్గాలో జరుగుతున్న పవిత్ర ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "కొందుర్గు దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. అల్లా దయతో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పీటిసి వారసుడు రామకృష్ణ, సీనియర్ నేత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య, బాబురావు, నర్సింహ, వెంకటేష్, శేఖర్, మనయ్య తదితర నాయకులు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు

# పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలి..

## పోక్సో యాక్ట్ పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలని  జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై పోలీస్ , సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, బాలికలపై లైంగిక దాడుల చేసే క్రూరులను అత్యంత కఠినంగా శిక్షిస్తూ  వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పోక్సో యాక్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు.  పోక్సో యాక్ట్ బాధితులకు బాసటగా పనిచేయాలని కోరారు.బాలికలు భయంతో లైంగిక దాడుల జరిగినప్పటికీ తల్లిదండ్రులకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటారని, వారిలో ధైర్యం కల్పించి నిందితులకు శిక్ష పడేలా అధికార యంత్రాంగం పని చేయాలని అన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించాలని అన్నారు. బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి సమాచారం ఎవరైనా సెక్షన్ 19 ప్రకారం స్థానిక పోలీసులకు రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. చట్టం సంబంధించిన కేసు డాక్యుమెంట్ వివరాలు పిల్లలకు అర్థమయ్యే రీతిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు.  పోక్సో యాక్ట్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదక ద్రవ్యాల  వినియోగ నష్టాల పై ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఆటో వాహనాన్ని (కలెక్టరేట్ ప్రాంగణంలో) జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏ.సి.పి. కృష్ణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన జగిత్యాల జిల్లా పోలీసులు



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంపల్లి  గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసుకు సంబంధించి నిందితుడిని పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో, రూరల్ సిఐ డి.సుధాకర్ పర్యవేక్షణలో, రూరల్ ఎస్సై యన్.సదాకర్ తో సహా నాలుగు టీం లను ఏర్పాటు చేసి, వెతికే క్రమంలో నిందితుడిని పట్టుకొని  రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. సంగంపల్లి గ్రామం, జగిత్యాల్ రూరల్ మండలంకు చెందిన ఫిర్యాదుదారుడు నేరెళ్ళ గంగన్న అనునతని తల్లి నేరెళ్ళ లచవ్వ యొక్క ఆరోగ్యం బాగలేనందున 2025 సెప్టెంబర్ 18 న ఉదయం అందజా 10 గంటల సమయంలో సంగంపల్లి గ్రామంలోని ఆర్ ఎం పి దగ్గరకు వెళ్ళి డాక్టర్ ను తీసుకరవడానికి పోయిన సమయంలో తన తల్లి ఒక్కతే ఉండడాన్ని గమనించిన గుర్తు తెలియని దొంగా 2025 సెప్టెంబర్ 18 న ఉదయం 10:45 గంటలకు ఇంట్లోని వరండాలో పడుకున్న తన తల్లి దగ్గ కు వెళ్ళి మెడలో నుండి తులం నర బంగారు కుతి కట్టు తెంపుకొని బండి మీద పారిపోయాడని ఇచ్చిన పిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో  క్రైమ్ నంబర్ 393/2025, సెక్షన్. 304 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు,ధర్మపురి హైవేలో పొలాస స్టేజి వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమములో పోలీస్ వారిని చూసి పారిపోతున్న అనుమానితుడిని పట్టుకొని విచారించగ మన్నే గంగరాజం  హబ్సీపూర్ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం చెందిన నిందితుడిని  పట్టుకున్నారు.వారి వద్ద తులం నర బంగారు కుతి కట్టు మోటార్ సైకిల్ ఏపి- 25- ఎల్- 5154.రెడ్మీ మొబైల్ ఫోన్ ఉన్నవి ఈ కేసును 24 గంటల్లో చేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్,వారి సిబ్బంది ఏఎస్సై మరి.సత్తయ్య,పిసి లు రవీందర్, ఎం.శ్రీనివాస్ ,మోహన్, రమేష్ , ఎన్ శ్రీనివాస్, గంగాధర్,సుమన్ లను  జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.